


నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com
**గుంటూరు పల్నాడు**
గురువారం 29 మే 2025 - పేజీలు 8




# సైబర్ మోసం.. తొలి గంటే కీలకం..

మీ సెల్ ఫోన్ నంబర్ కు లాటరీ తగిలింది... మీ బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ లింక్ చేసుకోండి...! ఇలా వివిధ రకాలుగా మోసగించి రూ.కోట్లు దోచేస్తున్న సైబరాసురులు. మోసానికి గురవుతున్న వారిలో ఎక్కువగా విద్యావంతులే.! ముఖ్యంగా కొందరు అత్యాశకు పోయి ఉన్న డబ్బులను ఊడగొట్టుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు చెలరేగి పోతున్నారు. వివిధ రకాలుగా మోసగించి రూ.కోట్లు దోచేస్తున్నారు. ఇలా మోసానికి గురవుతున్న వారిలో అధిక సంఖ్యలో విద్యావంతులు ఉండటం ఆందోళనకరంగా మారింది. సైబర్ నేరం జరిగినప్పుడు తొలి గంట చాలా కీలకం. ఆ సమయంలో ఫిర్యాదు చేస్తే నగదు దక్కే అవకాశం ఉంటుంది. వివరాల్లోనికి వెళ్తే...

– గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్

## ఫిర్యాదు చేయండిలా...



ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత ఏడాది నుంచి ఇప్పటి వరకు 90 సైబర్ కేసులు నమోదయ్యాయి. దీని ద్వారా సుమారు రూ.5,70,02,200 సొమ్ము పోగొట్టుకున్నారు. 1930 కాల్ సెంటర్‌కు బ్యాంకుల రిస్క్ మేనేజ్‌మెంట్ బృందాలు అనుసంధానమై ఉంటాయి. సైబర్ నేరానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే వీరు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారు. బ్యాంకు ఖాతాల నుంచి నేరగాళ్లు డబ్బును ఎక్కడెక్కడికి మళ్లించుకుంటున్నారో గుర్తించి ఆ ఖాతాలను వెంటనే ఫ్రీజ్ చేస్తారు. డబ్బు డ్రా చేసుకునే వెసులుబాటు లేకుండా నిలిపివేస్తారు.

అప్రమత్తత తప్పనిసరి: బాపట్ల జిల్లాలో ఈ తరహా నేరాలు జరిగిననట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంతో దాదాపు రూ1,71,16,090 నగదును సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లకుండా పోలీసులు ఫ్రీజ్ చేశారు. ఘటన జరిగిన వెంటనే బాధితులు

మిగతా 3వ పేజీలో



# యోగాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవ తేజ వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచన మేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా

మిగతా 3వ పేజీలో

# మహానాడులో తెదేపాకు విరాళం అందజేసిన జీవి



**వినుకొండ, మేజర్ న్యూస్ :** కడప గడపలో రెండు రోజులు నుంచి తెలుగుదేశం పార్టీ చారిత్రకంగా నిర్వహిస్తున్న మహానాడు అత్యంత వైభవంగా సాగుతోంది. తెదేపా అగ్ర నేతలు ఈ మహానాడును నభూతో నభవ్యతి. అనే రీతిలో నిర్వహిస్తోంది. పల్నాడు జిల్లా వినుకొండ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. జీవి ఆంజనేయులు ఎన్టీఆర్ చిత్రపటానికి అక్కడ పూలమాలలు వేసింది ఘనంగా నివాళులర్పించారు. మహానాడులో జీవి పెద్ద ఎత్తున విరాళాల చిక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు.



# పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఎన్టీఆర్

- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు
- తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటిచెప్పిన ఎన్టీఆర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజలకు సంక్షేమ పథకాలు అమల్లోను, పాలనను ప్రజల ముంగిటకు తీసుకురావటానికి ప్రభుత్వ పరిపాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలకు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నాంది పలికారని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ తేజ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జరిగిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ మాట్లాడుతూ తెలుగు వారి అత్మగౌరవాన్ని జాతీయ, ప్రపంచస్థాయిలో నిలిపిన నందమూరి తారక రామారావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించటం ఎంతో సంతోషకరం అన్నారు. నటుడుగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పౌరణిక, జానపద, సాంఘీక చిత్రాలలో వైవిధ్య భరితమైన పాత్రలలో జీవించి నటనలో అయనకు అయనే సాటిగా నిలిచిపోయారన్నారు. ప్రజా సేవ చేయాలన్న లక్ష్యంతో పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల అతి తక్కువ కాలంలోనే ఎన్నికలలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చరిత్రను సృష్టించారన్నారు. ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు ప్రవేశ పెట్టిన రూ.2 కే కిలో బియ్యం పథకం పేదలకు అహార భద్రత పథకం క్రింద తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లోని అమలు

మిగతా 3వ పేజీలో

## కారు స్కూటర్ డీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు







**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ఎడ్లపాడు మండలం బోయపాలెం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు, స్కూటర్ ఢీకొనడంతో ఇద్దరు యువతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఒక యువతి పరిస్థితి విషమంగా ఉంది.ప్రమాద వివరాలు.. గుంటూరు నుంచి చిలకలూరిపేట వైపు వస్తున్న స్కూటర్‌ను కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన యువతులు సూరవరపుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులుగా గుర్తించారు. వారిద్దరూ స్కూటర్‌పై ప్రయాణిస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే హైవే అంబులెన్స్ ద్వారా గాయపడిన యువతులను గుంటూరులోని ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం,ఘటనా స్థలానికి చేరుకున్న యడ్లపాడు పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

## వీధి నాటకాలు ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన




**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ పల్నాడు వారు కళా జాతర బృందాలను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈ గాయత్రి కల్చరల్ సొసైటీ కళాజాత బృందం స్థానిక వినుకొండ బస్టాండ్ నందువీధి నాటకాలు ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ఎలా యాపించదు హెచ్ఐవి ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి హెచ్ఐవి ఎయిడ్స్ క్షయ అది సంబంధం గురించి హెచ్ఐవి ఉన్న గర్భిణీ నుంచి బిడ్డకు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి ఖండం యొక్క ఉపయోగం గురించి హెచ్ఐవి ఎయిడ్స్ అక్టోబర్ 2017 గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పడం జరిగింది అంతేకాకుండా హెచ్ఐవి పరీక్ష అన్ని ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా చేస్తారని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారు ఏ పార్టీ కేంద్రాల ద్వారా ఇచ్చే మందులు క్రమం తప్పకుండా %జణ%4 మరియు వైరల్ లోడ్ పరీక్షలు చేయించుకోవాలని కార్యక్రమంలో చెప్పటం జరిగింది జిల్లాలోని స్థానిక టార్గెట్ ఇంటర్నేషనల్ ఎన్జీవో హ్యాండ్సప్ కం పర్సన్ సిబ్బంది పీఎం ఉదయరాజు శైలజ కళా జాతర బృందం స్థానిక ప్రజలుపాల్గొనడం జరిగింది

## పణిదం గ్రామంలో యోగాంధ్ర ప్రచారం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని పణిదం గ్రామంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యం లో యోగాంధ్ర ప్రచార కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగా గురువు గా భారత్ కొనసాగుతోందని వెల్లడించారు. యోగాసనాలను ప్రతి దినం ఆచరించడం ద్వారా ఆరోగ్యం గా ఉండొచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని గ్రామా ల్లో పంచాయతీ కార్యదర్శులు, శిక్షకుల సాయం తో నిర్వహించి అందరినీ జూన్ 21 న జరగబోయే అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు.గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ యోగా కి బాగా ప్రాచుర్యం కల్పిస్తున్నారని ప్రశంసించారు. పిల్లల నుండి పెద్దల వరకు యోగ శిక్షణ నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో పాల్గొన్న ఎంపిడివో బండి శ్రీనివాసరెడ్డి,పంచాయతీ కార్యదర్శి షేక్ రెహమాన్, సచివాలయం సిబ్బంది యోగ శిక్షణ లో మెళకువలను గ్రామస్థులకు నేర్పించారు.

# తాడేపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలు బుధవారం తాడేపల్లి మండలం పెనుమాక బొడ్డురాయి సెంటర్, కొత్తూరు సెంటర్ లలో తాడేపల్లి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొల్లిశేషు, పెనుమాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు "పాలెపు వీరేంద్రనాద్ (బాబి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బొడ్డురాయి. సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి మాలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యస్.సి సెల్ కార్యదర్శి బొక్కా నాగరాజు, గ్రామ టీడీపీ ప్రధాన కార్యదర్శి డోలా కళ్యాణ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ నాగరాజు నాయక్, చప్పిడి వెంకటేశ్వర రావు, కళ్ళం అనంత శివారెడ్డి, కట్టెపోగు సాంబశివరావు, తాళ్లూరి సెబాస్టియన్, బొక్కా ఏసురత్నం, ముప్పేర సుబ్బారావు,పలగాని సుబ్బారావు, గ్రామ తెలుగు మహిళా అధ్యక్షురాలు కోటా స్వర్ణలత, తరిగోపుల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. కొత్తూరు సెంటర్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి మంగళగిరి నియోజకవర్గ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు పఠాన్ జానీ ఖాన్, మండలనేని లక్ష్మీనారాయణ, చెన్నుపాటి బాల కోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి మజ్జిగ ప్యాకెట్లు, పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మన్నవ శ్రీనాద్, కర్పూరపు నాగేంద్రం, దండమూడి ఉమామహేశ్వరరావు, తెనాలి కోటేశ్వరరావు,మన్నవ రామారావు,కావూరి సదాశివ రావు, దాసరి శ్రీనివాసరావు, బోయిన శివ చక్రపాణి, వేల్పుల. రాజేష్, కుందురు రామకృష్ణ, అందే గోపాలరావు, అందే బాబురావు, ముప్పేర మాణిక్యాలరావు, డోలా జోజి, సలాం, నెనావత్ శ్రీను నాయక్, షేక్ జాన్‌సైదా, చున్నీ, షేక్ ఖాదర్, బొక్కా లవకుశ, వేమవరపు మోషే, తాడేపల్లి మండల ఐ టిడిపి కోఆర్డినేటర్ కొల్లి నాగార్జున, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మ్యాని జన్మదిన వేడుకలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల జోసెఫ్ ఇమ్మానియేల్ (మ్యాని) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులోని భాగంగా మ్యాని, నివాసం వద్ద పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అమరావతి రోడ్డు లోని మదర్ తెరిసా భవన్ లో మద్దిరాల మ్యాని యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరులు, దళితుల ఆత్మ గౌరవ పోరాట సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గర్నెపూడి సుధాకర్, పాల్గొని ఘనంగా కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా మ్యాని, కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యాని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని. ఆకాంక్షించారు. మద్దిరాల మ్యాని యూత్ ఈ రీతిగా రక్తదాన శిబిరం నిర్వహించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం అనేది చాలా సంతోషకరమని అన్నారు. మ్యాని మంచి మిత్రుడు స్నేహశీలి ఆపదలో ఆదుకునే మంచి స్వభావం కలిగిన నాయకుడని అన్నారు. మద్దిరాల మ్యాని దేవుని ఆశీస్సులు అందుకుంటూ, ప్రజల ఆదరణ పొందు కుంటూ, మరెన్నో ఉన్నత పదవులను అధిరోహిం చాలని కోరుకుంటూ మరొకసారి మ్యానికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ,తిరుపతయ్య, రాజేష్, హేమంత్,నాగేంద్ర, క్రాంతి, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో అన్నవితరణ...



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో జనసేన పార్టీ నాయకుడు అప్పాపురపు నరేంద్ర ఆద్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నవితరణ పథకం 56వ సారి జరిగింది. దాత అప్పాపురపు నరేంద్ర ,సీతామహాలక్ష్మి ల ద్వితీయ కుమారుడు మోహన్ సాయి వర్ధన్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయం తో 140 మంది నిరుపేద రోగులకు, రోగుల సేవకులకు ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాయి కృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ అన్న ప్రసాద వితరణ పేరుతో జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఈ కార్యక్రమానికి రూపకల్పన గావించి నిస్వార్థంగా చేస్తున్న సేవకు ప్రతిఫలంగా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా సాగిస్తున్నందుకు నరేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత, రాధ, బెల్లంకొండ నాగ సాయి, కొప్పురావురి కాశీ వెంకట సుబ్బారావు, సూరె రామకోటేశ్వరరావు, అప్పాపురపు సూర్యకుమారి, పోతుగంటి నరసింహారావు, కటకం కాశీ విశ్వనాథం, నాళం భాస్కర్, పోతుగంటి రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

**వెన్నాదేవిలో భరతమాత అన్నప్రసాద వితరణ...**

సత్తెనపల్లి పట్టణ పరిసరాల్లో ఉన్న వెన్నాదేవి కాలనీ లో భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన సత్రం సొలస యొక్క పౌండర్ ట్రస్టీ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గుర్రం కోటివీరయ్య, వీరి కుమారుడు పార్థసారథి, వీరి ధర్మపత్ని మిట్టపల్లి గీతాంజలి ఆర్థిక సహాయంతో మొత్తం 10 రోజులపాటు ,ప్రతి రోజు 121 మందికి అన్నప్రసాద వితరణ చేయమని ఆర్థిక సహాయం అందించిన దానిలో నాల్గవ రోజు పైన తెలిపిన ప్రాంతంలో 121 మందికి ఉచితంగా భోజనం అందించటం జరిగింది. ఈ సందర్భంగా భరతమాత అన్నప్రసాద వితరణ పథకం రూపశిల్పి, సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతలకు, వారి కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలుగుదేశం మహిళా విభాగం నాయకురాళ్లు ఆండాళ్లు, అనంతలక్ష్మి లకు సేవలు అందించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ భరతమాత అన్నప్రసాద వితరణ పథకం సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న దాతల స్వచ్ఛంద ఆదరణ ఇంకా,ఇంకా పెరుగుతుందని అని దివ్వెల శ్రీనివాసరావు అన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ మండలంలోని ఏనుగుపాలెం, పిట్టం బండ, ఉమ్మడివరం, గ్రామాల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకట్ రెడ్డి ఏపీఎం, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ సైడ్ కాలవల్లో ప్లాస్టిక్ గ్లాసులు ప్లాస్టిక్ బాటిల్స్ చెత్త అట్ట ముక్కలు కాలువలో వేయవద్దని నీరు ప్రవాహం ఆగిపోయి దోమలు ఈగలు వాలి మన కంటికి కనపడిన సూక్ష్మజీవులు వల్ల వ్యాధులు వస్తాయని కావున ప్రతి ఒక్కరూ తడి పొడి ప్రమాదకర చెత్త గ్రీన్ అంబజార్స్ క్లబ్ మిత్రులకు ఇవ్వాలని వారు ఎస్ డబ్ల్యూ పిసి షెడ్యూల్ గ్రేడింగ్ చేస్తారని వారికి అందజేయాలని ఈ సందర్భంగా




తెలియజేసినారు గ్రామ మహిళలు సచివాలయం సిబ్బంది క్లాప్, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు

# మహానాడులో రక్తదానం చేసిన కార్యకర్తలను అభినందించిన యరపతినేని



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** కడప జిల్లాలో జరుగుతున్న పార్టీ పండుగ "కడప మహానాడు" లో రెండో రోజు బుధవారం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు యంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ గ్యాలరీని, యువగళం గ్యాలరీని గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, యువనాయకులు యరపతినేని నిఖిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.అసెంబ్లీ ప్రసంగాల పుస్తకాలను కొనుగోలు చేశారు. దీంతోపాటు తారకరామం పుస్తకాలను కూడా యరపతినేని కొనుగోలు చేశారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదానం శిభిరంలో రక్తదానం చేసిన గురజాల నియోజకవర్గ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. అనంతరం మహానాడు ప్రాంగరంలో ఏర్పాటుచేసిన భోజనశాలలో మహానాడుకు విచ్చేసిన కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పలువురు రాష్ట్రస్థాయి తెదేపా నేతలను కలిసి వారిని ఆప్యాయతగా పలకరించారు.

# వైసీపీ పూర్వ వైభవానికి కృషి : మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలంలో వైసీపీ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని పార్టీ మండల అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. కొత్తగా మండల పార్టీ అధ్యక్షులుగా ఆయన ఇటీవల నియమితులైనారు. జొన్నలగడ్డ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి కుటుంబం మొదటి నుంచి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. తండ్రి బుచ్చిరెడ్డి గ్రామ సర్పంచ్ గా ప్రజలకు విశేష సేవలు అందించారు. ముఖ్యంగా కుమారుడు శ్రీనివాసరెడ్డి చొరవతో మరుగుదొడ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు తనవంతుగా ఆర్థిక సాయం చేశారు. పచ్చదనం, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర కార్యక్రమాలకు గ్రామములో పెద్దపీట వేశారు. ఆ కుటుంబ రాజకీయ ప్రాధాన్యత, సేవా కార్యక్రమాలు గుర్తించిన వైసీపీ అధిష్టానం.... ఆళ్ల శ్రీనివాస రెడ్డికి రూరల్ మండలం పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు కట్టబెట్టింది. ఏ ఎస్ ఆర్ సీడ్స్ పేరుతో శ్రీనివాసరెడ్డి గత రెండు దశాబ్దాలుగా రైతులకు సేవలు అందిస్తున్నారు. రైతు కుటుంబం గా పేరు గాంచిన శ్రీనివాస్ రెడ్డి నాయకత్వం ప్రస్తుత పరిస్థితుల్లో మండలానికి ఎంతో ముఖ్య అవసరం. ఈ నేపథ్యంలో రూరల్ మండలం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో కొత్త జోష్ మొదలైంది అని చెప్పవచ్చు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... గుంటూరు రూరల్ మండలం ప్రత్తిపాడు నియోజకవర్గానికి ఎంతో కీలకం. ఇలాంటి మండలానికి అధ్యక్షునిగా వైసిపి బాధ్యతలు అప్పగించటం ఆనందకరమని పేర్కొన్నారు.



మండలంలోని 21 గ్రామాలను పర్యటించి పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తా. గుంటూరు మండలంలోని 8 వార్డులు, 11 పంచాయతీలు ఉన్నాయి. త్వరలో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తా. 2029లో మా పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తిరిగి సీఎంగా చూడటానికి కృషి చేస్తానని వెల్లడించారు. మండలంలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటి ఉంటానని సూచించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటూ ముందుకు సాగుతానని చెప్పారు. గ్రామ, వార్డు కమిటీలు పూర్తయిన వెంటనే సమావేశం నిర్వహిస్తానని ఆళ్ల పేర్కొన్నారు.

## బంగ్లాగడ్డలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**నకరికల్లు మేజర్ న్యూస్ :** విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు నకరికల్లు బంగ్లాగడ్డలో మహిళ నాయకురాలు షేక్ హసీనా ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం నందు సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు సాగి శ్రీనివాసరావు ముఖ్య అతిధులుగా పాల్గొని ఎన్.టి.ఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మభూషణ్ అవార్డు గ్రహీత నంద మూరి తారక రామారావు102 జయంతి వేడుకలు బంగ్లాగడ్డ నందు జరగడం చాలా సంతోషంగా ఉందని,ప్రతీ పేదవాడు రెండు పూటలా భోజనం చేయాలనే సంకల్పంతో కిలో రెండ రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఎన్.టి.ఆర్ దని కొనియాడారు. అదేవిధంగా ఇటు సినిమాలో అటు రాజకీయాల్లో ఒక సంచలన సృష్టించిన మహోన్న తమైన వ్యక్తి అని, తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేసిన మహానుబావుడిని అన్నారు. ఈ కార్యక్రమంలో జవాజి వెంకట సుబ్బయ్య, తెదేపా మహిళా అధ్యక్షురాలు డి.హుస్సేన్ బి,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్వర్లు,ఇర్లా శ్రీహరి, భవనాశి కిషోర్, శివయ్య. సయ్యద్ భాష. షేక్ జమీర్. తదితరులు పాల్గొన్నారు.

# యోగాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇన్ ఛార్జీ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి లోని ఉండవల్లి గృహాల వద్ద నిర్వహించిన యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, పతాంజలి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. యోగా కోచ్ యోగాను అందరితో చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మాట్లాడుతూ జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 ద్వారా రాష్ట్ర ప్రజలకు మే 21 నుండి జూన్ 21 వ తేది వరకు యోగాపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగా ఉండవల్లి గుహాల వద్ద ఐదు వందల మందితో ఈ రోజు యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దాదాపు రెండు కోట్ల మందికి యోగాలో అవగాహన కల్పించి జూన్ 21 వ తేదీన వైజాగ్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొనేలా చేయు నిమిత్తం యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా చారిత్రాత్మక, పర్యాటక



ప్రాంతమైన ఉండవల్లి గుహాల వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా వుందన్నారు. రాష్ట్రంలో వున్న పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాలకు గుర్తింపు తీసుకురావడమే యోగాంధ్ర-2025 ముఖ్య ఉద్దేశం అన్నారు. యోగాసనాల కార్యక్రమం అనంతరం జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మీడియా వారితో మాట్లాడుతూ ఉండవల్లి గుహల వద్ద యోగాంధ్ర కార్యక్రమం ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో చేపట్టడం జరిగిందని, యోగా గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జూన్ 21 వ తేదిన వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటున్నందున జిల్లాలో యోగా పై అవగాహన కార్యక్రమాలు చేపడుతూ యోగా వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేస్తూ వారినందరిని అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగస్వామ్యులను చేయడమే ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మందికి యోగాపై అవగాహన కల్పించడం ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశమన్నారు. జూన్ 21వ తేదీన వైజాగ్‌లో నిర్వహించే యోగా కార్యక్రమంలో దాదాపు ఐదు లక్షల మందిని భాగస్వామ్యయులను చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో తొమ్మిది లక్షల మందికి యోగాపై అవగాహన కల్పించాలనేది ముఖ్య ఉద్దేశమని, ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ మెప్మా టి.విజయలక్ష్మీ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మీ, జిల్లా టూరిజం ఆఫీసర్ రమ్య, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ అనిత , యంటియంసీ కమిషనర్ ఆలీం బాష, అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాస రావు, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, తాడేపల్లి తహశీల్దార్ సీతారామయ్య, ఏఈలు, డిఈలు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, వివిధ కాలేజీల విద్యార్థులు, యోగా ట్రైనర్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఎన్టీఆర్

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకు తీసుకురావటానికి మండల వ్యవస్థకు తీసుకువచ్చరన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వ్యక్తిగత, ఉద్యోగ జీవితంలో బాధ్యతలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినీ , రాజకీయ రంగ ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడటానికి తెలుగు దేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. సమాజమే దేవాలయం %-% ప్రజలే దేవుళ్ళు అని పరిపాలన సాగించి నందమూరి తారక రామారావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. నందమూరి తారక రామారావు సినీ రంగంలో ఒక సంచలనాన్ని, రాజకీయ రంగంలో ప్రభంజనాన్ని సృష్టించారన్నారు. ఢిల్లీ స్థాయిలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలపటంతో పాటు ప్రాంతీయ పార్టీలకు ప్రత్యేక స్థానం తీసుకువచ్చారన్నారు. పేదలకు రూ.2కిలో బియ్యం, పక్కా గృహాలు, స్థలాలు కేటాయింపు వంటి పథకాలకు తొలిసారిగా నాంది పలికారన్నారు. మహిళలకు ఆస్థి హక్కు కల్పించటంతో పాటు, పంచాయితీ రాజ్ లో మూడవ వంతు రిజర్వేషన్ కల్పించారన్నారు. పాలన వికేంద్రీకరణలో భాగంగా మండల వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. దేవాదాయశాఖలో ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రాముఖ్యత తీసుకువచ్చేలా అటవీ చట్టంలో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. నందమూరి తారక రామారావు బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలకు తెలుగుజాతి ఉన్నంత కాలం ప్రజల గుండెల్లో జీవించి ఉంటారన్నారు. శాసన మండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదల సంక్షేమానికి చరిత్రలో నిలిచిపోయే పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప మానవతవాది అన్నారు. ఎన్టీఆర్ కు అంగరక్షకుడుగా విధులు నిర్వహించటం నా జీవితానికి అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ క్రమశిక్షణ, జీవిత విధానంతో ఎంతో స్ఫూర్తి పొందామన్నారు. నందమూరి తారక రామారావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రూ.2 కిలో బియ్యం వంటి పథకాలను అమలు చేసి దేశ వ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాలకు పునాది వేశారన్నారు. మునుసుబు, కరణం వ్యవస్థలను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. పరిపాలనలో తీసుకువచ్చిన అనేక సంస్కరణలు వలన సంక్షేమ పథకాల అమలుకు దోహదపడ్డారన్నారు. రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించటం ద్వారా నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనను దగ్గరగా చూసే అవకాశం కలిగిందన్నారు. సభలో చిన్నారులు ఆలపించిన దేశభక్తి, జానపద గీతాలు అలరించాయి. నందమూరి తారక రామారావు చిత్రాలతో కూడిన ఫోటో ప్రదర్శనను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు తదితరులు తిలకించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజా వలి, స్టెప్ సీఈఓ చంద్రముని, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఆర్డీవో శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కార్పోరేటర్లు స్మిత పద్మజ, వెంకట రమణ, చిష్తీ, మీరావలి, కలెక్టరేట్ ఏవో పూర్ణ చంద్రరావు, జిల్లా అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సైబర్ మోసం... తొలి గంటే కీలకం...


(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఇలా చేయగలిగారు. మోసపోయినట్లు గుర్తించిన వెంటనే బాధితులు https://cybercrime.gov.in పోర్టల్‌ను క్లిక్ చేయాలి. హెూం పేజీలోకి వెళ్లి ఫైల్ ఎ కంప్లైంట్ ఆప్షన్ క్లిక్ చేసి, అక్కడున్న నియమ నిబంధనలు చదవాలి.

**ఫిర్యాదు చేయండిలా!**

రిపోర్ట్ అండర్ సైబర్ క్రైం బటన్‌పై క్లిక్ చేయాలి. అనంతరం సిటిజన్ లాగిన్ ఆప్షన్ను ఎంపిక చేసి... పేరు, ఫోన్ నంబరు, ఈ-మెయిల్ తదితర వివరాలన్నింటినీ నమోదు చేయాలి. రిజిస్టర్ మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది. దాన్ని నమోదు చేసి క్యాప్చర్ కోడ్ పొందుపరిచి సబ్మిట్ నొక్కడంతో పేజీ కనపడుతోంది. అనంతరం నేరం జరిగిన విధానం గురించి క్లుప్తంగా వివరించాలి. సాధారణ సమాచారం, సైబర్ నేరానికి సంబంధించిన సమాచారం ప్రివ్యూలు ఉంటాయి. ప్రతి సెక్షన్‌లో అడిగిన వివరాలను నమోదు చేయాలి. ఇలా మూడు సెక్షన్లు పూర్తయ్యాక ప్రివ్యూ పరిశీలించాలి. అన్ని వివరాలు సక్రమంగా ఉంటే సబ్మిట్ నొక్కాలి. తరువాత ఘటన ఎలా జరిగిందో వివరించాలి. దీంతో పాటు నేరానికి సంబంధించిన స్క్రీన్ షాట్లు (అకౌంట్ ట్రాన్సాక్షన్స్) ఆధారాలతో కూడినవి అందులో పొందుపరచాలి. అన్నింటిని మరొకసారి పరిశీలించుకుని సబ్మిట్ నొక్కితే కన్ఫర్మేషన్ సమాచారం వస్తోంది. కంప్లైంట్ ఐడీతో సహా ఇతర వివరాలన్నీ మెయిల్ ఐడీకి వస్తాయి. తొలి గంటలోపు ఫిర్యాదు చేయాలి. ఏ మాత్రం ఆలస్యమైనా నేరగాళ్లు నగదును వేర్వేరు ఖాతాల్లోనికి బదిలీ చేసుకునే అవకాశం ఉంటుంది.

## పట్లవీడులో ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :**

వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బత్తుల ఏడుకొండలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సినిమాల ద్వారా వినోదాన్ని అందించడమే కాక, రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకొని, పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించిన గొప్ప నాయకుడిగా ఎన్టీఆర్ ప్రఖ్యాతి గావించారని అన్నారు. ఎన్టీఆర్ సినీ పరిశ్రమలోనే కాక, రాజకీయాలలో కూడా తెలుగు వారి ఆరాధ్య దైవంగా పిలువబడుతూ, వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. అదేవిధంగా ఎన్టీఆర్ ఆశయాలను పునికి పుచ్చుకొని ఆయన అడుగుజాడల్లోనే నడుస్తూ తెలుగుదేశం పార్టీని దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్న సీఎం చంద్రబాబు పరిపాలన ఉన్నతమైన విలువలతో కూడిన రాజకీయాలను పరిచయం చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అందించడం లో సీఎం చంద్రబాబుకు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తుల ఏడుకొండలు, బీరవల్లి అక్కిరెడ్డి, బోయన చిన్న లింగయ్య, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చురీలో గుర్తు తెలియని మృతదేహం

**- గుర్తు పట్టిన వారు కొత్తపేట పోలీసులు సంప్రదించండి**



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:**

కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృత దేహం కనుగొన్నట్లు కొత్తపేట పోలీసులు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ దగ్గర్లోని సిటీ బస్టాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి పడి ఉండటం గమనించిన స్థానికులు కొత్తపేట పోలీసులకు సమాచారం తెలియజేయడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించి, మృతుడి ఆచూకీ కోసం చుట్టుపక్కల వారిని విచా రించి ఆచూకీ లభించకపోవడంతో మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారులు ధ్రువీకరించిన మేరకు మృత దేహాన్ని మార్చురీలో ఉంచినట్లు పోలీసులు తెలిపారు. సుమారు (70) సంవత్సరాలు కలిగిన ఊరు పేరు చిరునామా తెలియని మగ వ్యక్తి మరణించినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. మృత దేహము గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నగదు భద్రపరిచామని, సదరు మృతుడి ఆచూకీ గురించి సమాచారం తెలిసిన వెంటనే కొత్తపేట పోలీసు వారికి సమాచారం తెలిపి తీసుకువెళ్లవచ్చని కొత్తపేట పోలీసులు తెలిపారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఫోన్ నెంబర్ : 8688831320 , 08632221815 నంబర్లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్

### జయంతి వేడుకల్లో ఏవో శామ్యూల్ పాల్ ఉద్ఘాటన

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**

తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్ అని, ఆయన అణగారిన వర్గాల ఎదుగుదలకు చేసిన కృషి చరిత్ర మరువదని, గుంటూరు జిల్లా పరిషత్ అకౌంట్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్ పాల్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం వ్యవస్థాపకులు, నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో బుధవారం జరిగిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగువాడి ఖ్యాతిని దశదిశల వ్యాప్తి చేసిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. గుంటూరు పట్టణం లోని ఏసీ కళాశాలలో ఆయన విద్య ను అభ్యసించారని గుర్తు చేశారు. 1982లో పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించారని తెలిపారు. ఓ ఎస్ డి శివన్నారాయణ, ఏవో రాజారత్నబాబు, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘాల రాష్ట్ర నాయకులు డాక్టర్ కూచిపూడి మోహన్ రావు ,టి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ 33 సంవత్సరాల సినీ జీవితం, 13 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ఆయన సాధించని విజయాలు లేవన్నారు. క్రమశిక్షణకు, పట్టుదలకు మారుపేరు అన్న ఎన్టీఆర్ అని



పేర్కొన్నారు. ప్రపంచ రాజకీయాలలో ఎన్టీఆర్ ఒక చరిత్ర అని తెలిపారు. పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారని కొనియాడారు. ఆయన పాలనలో బడుగు బలహీన వర్గాల కు స్థానాలు కల్పించి ఎమ్మెల్యేలు మంత్రులుగా చేశారని చెప్పారు. పేరు ఊరు తెలియని వారిని కూడా గొప్ప రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీ రామారావుకి దక్కుతుందన్నారు. ఆయన వేసిన ప్రతి అడుగు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. సమావేశానికి జిల్లా పరిషత్ మహిళ ఉద్యోగిని తోట ఉషాదేవి అధ్యక్షత వహించారు. తొలత ఎన్టీఆర్ చిత్ర పటానికి ఉద్యోగులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. సమావేశంలో ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం ఎన్ టి రామారావు సేవలు సదా స్మరణీయం

**- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

ప్రజా సంక్షేమానికి అవిరళ కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సేవలు సదా స్మరణీయమని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పేదల పట్ల అచంచలమైన గౌరవం, వారి ఉన్నతికి అవిశ్రాంతంగా కృషి చేసిన ప్రజా ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని అన్నారు. ఎన్టీఆర్ పాలనా కాలంలో రాష్ట్ర సచివాలయంలో విధులు నిర్వహిస్తూ అతి దగ్గరగా ఆయన పాలనతీరుని గమనించామని, ఎంతో ముందు చూపు ఉన్న నేత అని కొనియాడారు. అటువంటి పేదల పక్షపాతి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, సిటి ప్లానర్ రాంబాబు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## సమాజ సేవ మా సంస్కృతి



**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**

బంగారు వజ్రాభరణాల వ్యాపార రంగంలో ప్రసిద్ధి చెందిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ లక్ష్మీపురం షోరూం నందు హంగర్ ఫ్రీ వరల్డ్ అనౌన్స్ ఈవెంట్ ను ప్రారంభించింది. ఈ ఈవెంట్ కు అరండల్ పేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆరోగ్యరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ ఆరోగ్యరాజు మీడియాతో మాట్లాడుతూ సేవారంగంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ చేస్తున్న విశేష కార్యక్రమాలను అభినందించారు. పేద ప్రజలకు ఆకలిని తీరుస్తూ విలువైన విద్యను అందించే విధంగా మలబార్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని అన్నారు. స్టోర్ మార్కెటింగ్ మేనేజర్ గోపీ కిరణ్ మాట్లాడుతూ ఏ వ్యాపార సంస్థ చేయని రీతిలో గత మూడు సంవత్సరాలలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ సంస్థ పేదల కోసం 310 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం 150 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. అదే విధంగా పేదలకు అందించే భోజనం ప్యాకెట్లను 60వేల నుండి 70వేలకు పెంచడం జరిగిందని వివరించారు. పేద ప్రజలకు అండగా మలబార్ సంస్థ ముందుతుందన్నారు. ..మలబార్ సంస్థ ఎదుగుదలలో భాగమైన కస్టమర్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ నదీర్ పెద్ది రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం

**నూజెండ్ల మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో గల గ్రామ సచివాలయంలో బుధవారం ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కార్యక్రమాన్ని స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగూర్ లాలు పాల్గొని మాట్లాడుతూ హానికరమైన ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పంచాయతీ కార్యదర్శి అన్నారు. ప్లాస్టిక్ వస్తువులు వాడిన వెడల క్యాన్సర్ వ్యాధికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్



అసిస్టెంట్ శివ కృష్ణారెడ్డి, ఫిషరీస్ అసిస్టెంట్ శ్యామ్, సచివాలయ సిబ్బంది ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

### తాసిల్దార్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**నూజెండ్ల, మేజర్ న్యూస్:**

ప్రభుత్వం ఎన్టీఆర్ జయంతిని రాష్ట్రంలో అధికారంగా నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడంతో బుధవారం స్థానిక మండలం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జి.రమేష్ కుమార్ అధ్యక్షతన ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ నెల నుంచి ఎండీయు వాహనాలు రద్దు...

- రేషన్ దుకాణాల వద్దనే రేషన్ సరుకులు పంపిణీ
- రేషన్ దుకాణాల వద్ద వృద్ధులకు, మహిళలకు కుర్చీలు, మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి
- ప్రతి నెలా 1 తేదీ నుంచి 15 తేదీ వరకు రేషన్ దుకాణాలు సమయపాలన పాటిస్తూ సరుకులు పంపిణీ చేయాలి.. తహశీల్దార్ రమేష్ కుమార్



**నూజెండ్ల మేజర్ న్యూస్:**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో తహశీల్దార్ రమేష్ కుమార్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రమేష్ కుమార్ మాట్లాడుతూ జూన్ నెల నుంచి రేషన్ సరుకులు ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ షాపుల వద్ద నే పంపిణీ చేయాలని, ప్రతి నెలా 1 వ తేదీ నుంచి 15 తేదీ వరకు రేషన్ దుకాణాలు సమయ పాలన పాటిస్తూ లబ్ధిదారులకు సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని అదేశించారు. ఆదే విధంగా రేషన్ దుకాణాల వద్ద వృద్ధులకు, మహిళలకు కుర్చీలతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీటీ వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

### యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం




**వినుకొండ మేజర్ న్యూస్:**

స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గుమ్మడి ఆశ్రమంలో కళాకారులకు, స్వచ్ఛంద సేవ సంస్థలకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా గత మూడు సంవత్సరాలుగా యంగ్ స్టార్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినందుకు ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తూ వారికి వ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారి సేవాలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా వృద్ధాశ్రమానికి రైస్ బ్యాగ్,కందిపప్పు బ్యాగు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమానికి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పమిడిపల్లి అనిల్, సభ్యులు కడియం సునీల్,గుమ్మడి వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు గుమ్మడి వెంకటేశ్వర్లు, మరికొన్ని సేవా సంస్థల వ్యవస్థాపకులు, మరి కొంత మంది నాటక కళాకారులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసారు.



# నేరాల నియంత్రణే ధ్యేయంగా కార్డెన్ సెర్చ్





**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :-**

పల్నాడు జిల్లా నరసరావు పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నాముఅనే భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. పమిడిమర్రు గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్పీ ఆదేశాల మేరకు కార్డెన్, సెర్చ్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నందు రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీ లలో సరైన పత్రాలు లేని 63 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు, గొడ్డళ్ళు, కర్రలు, పలుగులు మారణాయుధాలు స్వాధీనపర్చుకోవడమైనది ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన చేశారు. అంతేకాకుండా రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికి వెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితుల తో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ పసుపులేటి రామకృష్ణ, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై కిషోర్ , నరసరావుపేట ఒకటవ పట్టణ సిఐ పోలీస్ స్టేషన్ ఎంవి.చరణ్ నరసరావుపేట ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై వంశీకృష్ణ నరసరావుపేట రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ హైమా రావు , నరసరావుపేట రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ అశోక్ , చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్, రొంపిచర్ల ఎస్సై మణి కృష్ణ , ఏ ఎన్ ఎస్ ఆర్ ఐ యువ రాజ్ మరియు ఏ ఎన్ ఎస్ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్న కడప మహానాడు: చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్**

రెండో రోజు మహానాడులో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ కడపలో తొలిసారి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న మహానాడు కార్యక్రమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోనుందన్నారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. పార్టీ సిద్ధాంతాలు, గతేడాది కూటమి ప్రభుత్వ విజయాలు, భవిష్యత్తు కార్యాచరణపై జరుగుతున్న చర్చలు రాజకీయ పార్టీలన్నింటికీ దిక్సూచిగా ఉండబోతున్నాయని అభిప్రాయపడ్డారు. మహానాడు రెండో రోజు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి వేదికపై సీఎం చంద్రబాబు పక్కనే ఆశీనులయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఎన్టీఆర్ జయంతి రోజున తనకు ఇలాంటి అవకాశం రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిమంది కార్యకర్తలు, నాయకులు, అభిమానుల రాకతో మహానాడు కార్యక్రమం పసుపు పండుగను తలపిస్తోందన్నారు. మంత్రి లోకేష్ ప్రతిపాదించిన ఆరు శాసనాలకు ఆమోదం తెలపడం ద్వారా రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం, సుదీర్ఘకాలం అధికారంలోకి ఉండేందుకు గట్టి బాటలు పడ్డాయని అనిపిస్తోందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడుల ఆకర్షణ, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. దీనికి ముందుగా మహానాడు ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, అన్న నందమూరి తారక రామారావు అని జీవీ ఆంజనేయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు పాల్గొన్నారు.

## మండల పరిషత్, తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అధికారికంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలను నిర్వహించాలని ఆదేశాలు జారీ కావడంతో బుధవారం దుగ్గిరాల గ్రామంలోని మండల పరిషత్ ,తాసిల్దార్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకలలో ఎంపీపీ షేక్ జబీన్, దేశం పార్టీ అధ్య క్షురాలు కే.సంనేని శ్రీ అనిత, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ ఉన్నం ఝాన్సీ రాణి, గ్రామ సర్పంచి బి . ఖుషి భాయ్, సెక్రటరీ కే .వివేకానంద పాల్గొనగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఐ .సునీత తో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వినుకొండలో ఘనంగా దివంగత ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

**వినుకొండ మేజర్ న్యూస్**

ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించిన తెలుగుదేశం నేతలు తెలుగుదేశం పార్టీ స్థాపకుడు, తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు, దివంగత నందమూరి తారక రామారావు 102వ జయంతిని వినుకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు బుధవారం పట్టణం పండగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిపారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. బస్టాండ్ సెంటర్, శివయ్య స్తూపం సెంటర్తో పాటు పలు కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పూలమాలలు వేసి, ఆయన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాట్లాడుతూ, "కూడు, గుడ్డ, నీడ" అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన ఆయన, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నాయకుడని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి,



అద్భుతమైన పాలనతో ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేసుకున్నారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడైన ఎన్టీఆర్, సామాన్య ప్రజల జీవన ప్రమాణాల పెంచడానికి కృషి చేశారన్నారు. ఈ వేడుకలు ఎన్టీఆర్ ఆశయాలను, విలువలను నీతితో కొనసాగించాలనే సంకల్పాన్ని మరోసారి గుర్తు చేశాయని తెదేపా నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వంకాయలపాటి పేరయ్య, సమయం ఖాన్, మోటమూరి నరసింహారావు, మేనేజర్ రమేష్, పువ్వాడ కృష్ణ, దాసయ్య, సాయిబా, ప్రశాంత్, కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆయనకు నివాళులర్పించారు.

## పార్క్ ల్లో వాకింగ్ ట్రాక్ లు, ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్లు అందుబాటులో ఉంచాలి

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పార్క్ ల్లో వాకింగ్ ట్రాక్లు, ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ లను ఎప్పటికప్పుడు చేపటాట్లని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ ఆర్టీసి కాలనీ పార్క్, కాకాణి రోడ్, సీతా నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పార్క్ ల్లో నూతనంగా చేట్టాల్సిన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆర్టీసి కాలని పార్క్ లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ల మరమత్తు పనులు చేపట్టాలని ఏఈని ఆదేశించారు. పార్క్ ల్లో పచ్చదనం పెంపుకు ఉద్యానవన విభాగ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాలకు పార్క్ల వాకింగ్ ట్రాక్ లలో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా చేయవచ్చని, అందుకు పిన్ పాయింట్గా పారిశుధ్య



పనులు జరిగేందుకు సచివాలయం పరిధిలో కార్మికుల హాజరు, పనితీరు, పారిశుధ్యం పూర్తిగా శానిటేషన్ కార్యదర్శే భాధ్యత వహించాలన్నారు. డ్రైన్లు శుభ్రం చేయడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, ఇన్స్పెక్టర్లు, ఎస్–ఎస్ లు మధ్యాహ్నం సమయంలో కార్మికులు డ్రైన్లు శుభ్రం చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అవుట్ ఫాల్ డ్రైన్ల తీసిన పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నోడల్ అధికారులు కూడా ప్రతి రోజు పారిశుధ్య పనులను పర్యవేక్షణ చేసి, లోపాలు ఉన్న ప్రాంతాల్లో నివేదిక ఇవ్వాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్ కె.రంగారెడ్డి, ఎస్ఎస్ ఆయుబ్ ఖాన్, ఆర్ఓ సాదిక్ బాషా, టిపిఎస్ లు, ఆర్ఐలు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రుతు క్రమ సమయంలో స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన

### - పి హెచ్ సి వైద్యులు డాక్టర్ ఇందిరా

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**



రుతుక్రమ సమయంలో స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై బుధవారం దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఇందిరా అవగాహన కల్పించారు. రుతుక్రమ సమయంలో శానిటరీ నేప్ కిన్స్ మాత్రమే వాడాలని, ఆ సమయంలో మేలైన సమకూల ఆహారం తీసుకోవాలని వివరించారు. ఋతుక్రమం సమయానికి రాకపోయినా లేదా రక్తస్రావం అధికంగా జరిగిన అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఇందిరా అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో వి బుజ్జి , ఎం ఎల్ హెచ్ ఓ. జే .శ్యామల ,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**



కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు నరసరావుపేట శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబును కలిశారు పలు అంశాలపై చర్చించారు నరసరావుపేటలో వైస్ ఎంపీపీ టీడీపీ కైవసం చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే డా"చదలవాడను ముఖ్యమంత్రి అభినదించారు.

## ఎస్పీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి

**గుంటూరు జిల్లా క్రైం, మేజర్ న్యూస్:**



గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎస్పీ సతీష్ కుమార్ పూల మాలలు వేసి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొన్న వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. సినిమా రంగం ద్వారా తెలుగు జాతి ఖ్యాతిని, తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానుభావుడు. సినీ నటుడుగా తెలుగు జాతి కీర్తిని పెంచిన ఆయన, ఒక సామాజిక వేత్తగా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రాజకీయాలలో అరంగేట్రం చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా పలు ప్రజారంజక పథకాలను ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ "తలలో నాలుకలా" దగ్గరయ్యారు. దివిసీమ ఉప్పెన సమయంలో నిరాశ్రయులైన ప్రజలకు అండగా ఉండటానికి, వారిని ఆదుకోవడానికి స్వయంగా జోలేపట్టి భిక్షాటన చేసి మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) రమణమూర్తి, ఏఆర్ డిఎస్పీ ఏడుకొండలు రెడ్డి, ఎస్పి సీఐ అలహరి శ్రీనివాస్, సీసీ ఆదిశేషు, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, సురేష్, ఆర్ఎస్సైలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :–**



ఈరోజు పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డా..నందమూరి తారక రామారావు 102వ జన్మదినము సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘన నివాళులు అర్పించిన ఎస్పీఇతర పోలీస్ అధికారులు1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరు లో జన్మించిన ఆయనకు ఉమ్మడి గుంటూరు జిల్లాతో మంచి అనుబంధం ఉంది.ఆయన గుంటూరు పట్టణంలోని ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల నందు విద్యను అభ్యసించారు. సినీ నటుడుగా తెలుగు జాతి కీర్తిని పెంచిన ఆయన, ఒక సామాజిక వేత్తగా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రాజకీయా లలో అరంగేట్రం చేసి ముఖ్యమంత్రిగా పలు ప్రజారంజక పథకాలను ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ "తలలో నాలుకలా" దగ్గరయ్యారు.దివిసీమ ఉప్పెన సమయంలో నిరాశ్రయులైన ప్రజలకు అండగా ఉండటానికి, వారిని ఆదుకోవడానికి స్వయంగా జోలేపట్టిబి క్షాటన చేసిమహోన్నతవ్యక్తిగాపూజ్యనీయులైనారు.ఆ సమయంలో అధికారుల పరిధి ఎక్కువగా ఉంటే ఉండటం వలన దానిని డీ – సెంట్రలైజేషన్ చేయుట ద్వారా ప్రజలకు అందించే సేవలు మరింత మెరుగుపరచడం కొరకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ అవకాశం కలిగించినారు.కిలో రెండు రూపాయలకు బియ్యం పథకం ప్రవేశపెట్టారు. తద్వారా స్వర్గీయ నందమూరి తారక రామారావు తీసుకు వచ్చిన పరిపాలన మార్పుల వలన ప్రజలతో అధికారులకు అనుసంధానం ఏర్పడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ(అడ్మిన్) జె వి సంతోష్, ఏఆర్ వెల్ఫేర్ ఎల్ గోపినాథ్, ఎస్పి సీఐ 2 పి శరత్ బాబు, సీసీ ఆదిశేషు ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, సురేష్, ఆర్ఎస్సైలు, పోలీస్కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## దుగ్గిరాల్లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు , తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు దివంగత నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలను దుగ్గిరాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. పండుగ వాతావరణం లో బుధవారం ఘనంగా నిర్వహించారు.. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.తదనంతరం. కేకును కట్ చేసి పంపిణీ చేశారు..వివిధ రకాల పదార్థాలను. పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, శ్రీ అనిత, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, ఉన్నం ఝాన్సీ రాణి. డిప్యూటీ ఎంపీడీవో కే. జవహర్లాల్ నెహ్రూ, ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి ఘటనలో పోలీసులను సస్పెండ్ చేయాలి

తెనాలి, మేజర్ న్యూస్ :

దళిత, మైనారిటీ యువకులపై అత్యంత పాశవికంగా వ్యవహరించిన పోలీసులను తక్షణమే విధుల నుంచి తప్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. పోలీసులు చర్యలను వ్యతిరేకిస్తూ కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్, వి సి కె, బి ఎస్ పి ఆధ్వర్యంలో బుధవారం ఐతానగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల దుశ్చర్యను ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ ఏ కేసులోనైనా నిందితులకు శిక్షలు అమలు చేసే అధికారం కోర్టు పరిధిలోని అంశమని, అయితే దానిని ఉల్లంఘించి పోలీసుల లాఠీలతో నిందితులపై బహిరంగంగా దాడి చేయడం మానవహక్కుల ఉల్లంఘనేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగిపోయాయని, సాక్షాత్తు ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలోనే దళితుల సామాజిక బహిష్కరణ ఇందుకు ఉదాహరణగా చెప్పారు. తక్షణమే ఇందుకు బాధ్యులైన పోలీస్ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ నిందితులపై పోలీసుల దాడి అమానుషమన్నారు. దళితులు అటే కూటమి ప్రభుత్వానికి చిన్న చూపని, దీనికి పిఠాపురం, రాజంపేట ఘటనలే ఉదాహరణగా చెప్పారు. గత ప్రభుత్వంలో దళితులైన డాక్టర్ సుధాకర్, సుబ్రమణ్యం పై జరిగిన దాడలను దృష్టిలో ఉంచుకొని వైసీపీ ప్రభుత్వాన్ని దళితులు




ఓడించారని గుర్తు చేశారు. ఏ విషయం అయినా నిర్భయంగా ప్రశ్నిస్తానన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే ఈ ఘటనపై స్పందించాలని డిమాండ్ చేశారు. ఘటనపై ఎస్సీ కమిషన్ను, హ్యూమన్ రైట్స్ కమిషన్ను ఆశ్రయించనున్నట్లు తెలిపారు. పోలీసుల చర్యలను ఏపీ ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందన, ఉద్యమం తీవ్ర రూపం దాల్చకముందే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హెూం శాఖ మంత్రి, తెనాలి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించాలన్నారు. పైగా దళితులను భయభ్రాంతులకు గురి చేసేందుకు రౌడీ షీట్ కూడా ఓపెన్ చేసినట్లు పోలీసులు చెబుతున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, సిపిఎం నాయకులు ములక శివసాంబిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు కెవిపిఎస్ మంగళగిరి మండల కార్యదర్శి నవీన్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్:-విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ,జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికాస ప్రధాన కార్యదర్శి టిఎన్టియుసి నాయకులు జవాజి శ్రీనివాస్ పాల్గొని సహచర అధికారులు నాయకులతో కేకును కట్ చేసి మాట్లాడుతూ ఎన్టీ రామారావు సినీ రాజకీయ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశలు వ్యాపింప చేశారని వారి యొక్క మాట క్రియ ఏది చేపట్టిన సంచలనంగా మారేదని అలాంటి నాయకుడి లక్షణాలను పుణికిపుచ్చుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నాయకుడు మంత్రి అలాగే నారా లోకేష్ వారి ఆశయాలకు అనుగుణంగా పార్టీని ఆంధ్రప్రదేశ్ ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పలువురు వక్తలు ఎన్టీ రామారావు గురించి కొనియాడారు.విశ్రాంత ఆచార్యులు శామ్యూల్ మాట్లాడుతూ వారు చూపిన బాటలో నడుస్తున్న చంద్రబాబు నాయుడు లోకేష్ బాబులు హయాంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందుంటుందని ఆకాంక్షించారు. సీఈ ఆలపాటి శివప్రసాద్, ఏసీ ఈ వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ పరీక్షా భవన్ స్పెషల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాష్,టిఎన్టియుసి నాయకులు ఎడ్ల రాధాకృష్ణ, లావు రాంబాబు, వికాస్ అధ్యక్షులు నీలపు ప్రసాద్, వికాస మాజీ కార్యదర్శి నేలపాటి నాగేశ్వరరావు, కోడూరు కనకరాజు, డిప్యూటీ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు నూతక్కి వెంకటేశ్వర్లు జేమ్స్ తదితరులు ఎన్టీ రామారావు గురించి మాట్లాడారు. కార్యక్రమంలో డైలీ వేజెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, కార్యదర్శి నీలకంఠేశ్వరరావు , రాజకుమార్,బురదగుంట రత్తయ్య, నేలపాటి రమేష్ బాబు, జె . రామకృష్ణ, టి.రవి విశ్రాంత ఉద్యోగి మేక ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి రానున్న వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి

- కార్యకర్త కోరిక మేరకే జగన్ రాక: గజ్జల



సత్తెనపల్లి మేజర్ న్యూస్: జూన్ 3న వైసిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటించనున్నారని వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి తెలిపారు. బుధవారం వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి మాటిస్తే చేస్తాడని కార్యకర్తలకు తోడుంటానని మాట ఇచ్చాడని ఆ మాట ప్రకారమే మరణించిన కార్యకర్త కోరిక మేరకే జూన్ 3న మండలంలోని రెంటాపాళ్ల వస్తున్నారు అని తెలిపారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందన్నారు. మాచర్ల ఘటనలు స్వయంగా ఒక గ్రూపులో వాళ్ల ఆధిపత్య గొడవలే అని ఎస్పీ చెప్పిన పిన్నెల్లి పై కేసు నమోదు చేశారన్నారు. కొర్లకుంట నాగమల్లేశ్వరరావు కౌంటింగ్ రోజు కస్టడీలోకి తీసుకొని తన చిన్న పిల్లతో కూడా మాట్లాడుకోనివ్వలేదని, బాగా ఇబ్బంది పెట్టారని మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్నాడు. నియోజకవర్గంలో మాదల తొండపి గ్రామాల్లో వైసిపి వారిపై కేసులు పెడుతూనే ఉన్నారన్నారు. అలాగే సుమారు 102 కేసులు వరకు నమోదయాయని తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల దృష్టి బల్లించటానికి రెడ్ బుక్ పాలన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పార్కు నిర్మాణానికి భూమి పూజ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి -తాడేపల్లి నగర పాలక సంస్థ ప్రజలకు మరో ఆరు నెలల్లో అద్భుతమైన పార్కు అందుబాటులోకి రానుందని కమిష నర్ అలీం భాషా తెలిపారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ సూచనల మేరకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో టిడ్కో గృహ సముదాయాల వద్ద నూతనంగా నిర్మించనున్న పార్కుకు బుధవారం భూమి పూజ చేశారు.

## అక్షితకు నాట్య మయూరి అవార్డు



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

కూచిపూడి నృత్యంలో అద్భుత ప్రదర్శన ఇచ్చిన మంగళగిరికి చెందిన మునగాల గేయ అక్షితకు నాట్య మయూరి అవార్డు లభించింది. పాతమంగళగిరికి చెందిన మునగాల మురళీకృష్ణ, మౌనిక దంపతుల కుమార్తె అక్షిత స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్లో 9వ తరగతి చదువుతుంది. విజయవాడలో శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయంలో సప్పా శివకుమార్ వద్ద అక్షిత శాస్త్రీయ నృత్యంలో శిక్షణ పొందుతుంది. గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో కళానిలయం ఆధ్వర్యాన ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి 40వ శాస్త్రీయ, పాశ్చాత్య సంగీత, నృత్య పోటీల్లో పాల్గొన్న అక్షిత కూచిపూడి-ఏ గ్రూపులో భామా కలాపం నృత్య ప్రదర్శనకు గాను ప్రథమ బహుమతిని సాధించింది. కళా నిలయం ఆధ్వర్యంలో అక్షితకు మంగళవారం నాట్య మయూరి అవార్డును ప్రదానం చేశారు.

## సినిమా థియేటర్లపై నిరంతరం నిఘా పెట్టండి

**గుంటూరు మేజర్ న్యూస్ :**

వినోదం పంచాల్సిన సినిమా హాళ్ళ నిర్వహణపై ప్రజల నుంచి పెద్దఎత్తున వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో సంభంధిత అధికార యంత్రాంగం సినిమా హాళ్ళ పై నిరంతరం నిఘా పెట్టాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ్ ను జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో భార్గవ్ తేజ్ ని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఇష్టానురీతిగా టికెట్ ధరలు పెంచటంపై ఉన్న శ్రద్ద ప్రేక్షకులకు సదుపాయాలు కల్పించటంపై హాళ్ళ యాజమాన్యానికి లేదని విమర్శించారు. కొన్ని హాళ్ళల్లో కనీసం మంచినీటి సదుపాయం కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక హాళ్ళలో తినుబండారాలు, పాప్ కార్న్ , శీతలపానియాల ధరలు దారుణాతిదారుణంగా ఉన్నాయన్నారు. వాటిని యం ఆర్ పీ కన్నా అరవై నుంచి యనబై శాతం అధిక ధరలకు అమ్ముతూ ప్రేక్షకులు సినిమాకి రావాలంటేనే భయపడేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు. మరికొన్ని హాళ్ళలో అనుకోని ప్రమాదం జరిగితే బయటికి వచ్చేందుకు అత్యవసర ద్వారాలు కూడా సరిగ్గా లేవన్నారు. మరికొన్ని హాళ్ళు అగ్ని మాపక శాఖ నిభంధనలను కూడా పట్టించుకోవటం లేదని , ప్రేక్షకుల భద్రత గాల్లో దీపంలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి ఇబ్బడిముబ్బడిగా వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో నిభందనలు పాటించని సినిమా హాళ్ళ యాజమాన్యంపై కఠినచర్యలకు సైతం వెనుకాడవద్దని జేసీ భార్గవ్ తేజ్ ని ఈ సందర్భంగా ఆళ్ళ హరి కోరారు.

# మహిళలకు చీరల పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

నగరంలోని పూల మార్కెట్ సెంటర్లో అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు వెలగపాటి విలియం, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మాజీ కౌన్సిలర్ వింజమూరి ఆషాబాల హాజరయ్యారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి అతిథులు, అసోసియేషన్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ నాగులు మీరా అధ్యక్షత వహించారు. సభలో అతిథులు శ్రీనివాసరావు, ఆషాబాల కేక్ కట్ చేసి 45 మంది మహిళా టైలర్స్ కు చీరలు, పసుపు, కుంకుమలు పంపిణీ చేశారు. అనంతరం పోతినేని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు తిరువీధుల భావనారాయణ, బత్తూరు రాజ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, ఉపాధ్యక్షులు నల్లమోలు సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి షేక్ రజాక్, కోశాధికారి చాదరాసుపల్లి భాస్కర్, అసోసియేషన్ ప్రతినిధులు తిరువీధుల సాంబశివరావు, సయ్యద్ యూనష్, మర్రి శివ బ్రహ్మం, రమాదేవి, రాజోలు వెంకటసుబ్బయ్య, తాడికొండ లక్ష్మణ, పఠాన్ నాగుల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

మంగళగిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలను గురువారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా టీడీపీ నాయకులు ఎమ్మెస్సెస్ భవన్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్, ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు, సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, అన్నం నాగబాబు, షేక్ హుస్సేన్, వెలగపాటి విలియం, జంజనం వెంకట సుబ్బారావు, గోవాడ రవి, జొన్నాదుల బాలకృష్ణ, గడదాసు



రంగారావు, ఆకుల పానకాలరావు, పొన్నగంటి చిన్నారావు, కర్నాటి సత్యనారాయణ, నంబూరి సాల్మన్ రవి, షేక్ నజీర్, వెంకటేశ్వరావు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాకు భాష్యం ప్రవీణ్ రూ.43 లక్షల విరాళం




**గుంటూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు అయిన సందర్భంగా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రూ. 43 లక్షల చెక్కును పార్టీ విరాళంగా మహానాడు వేదికపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి బుధవారం పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అందజేశారు.

## శాంతి భద్రతలు పరిరక్షణకే పల్లెనిద్ర : సౌత్ డిఎస్పి భానోదయ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో శాంతి భద్రతలను పరిరక్షించడానికి పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సౌత్ డిఎస్పి భానోదయ సూచిం చారు. నల్లపాడు స్టేషన్ పరిధి లాలుపురం గ్రామంలో బుధవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం కు డిఎస్పి హాజరైనారు. గ్రామ శివారు ఖాళీ స్థలాల్లో యువకులు గంజాయి, మద్యం సేవిస్తున్నారని గ్రామస్తులు డిఎస్పి దృష్టికి తీసుకువచ్చారు. దీనివల్ల శివారు ప్రాంతాలకు వెళ్లాలంటే రైతులు మహిళలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఉగిరాల ఉదయ్ ఆందోళన వ్యక్తం చేశారు. శివారు ప్రాంతాలపై పోలీసులు నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని కాటూరి శ్రీను మాస్టారు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, గ్రామ సచివాలయం మహిళా పోలీస్ అంజలి, యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

## ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రరాష్ట్ర ముద్దుబిడ్డ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు పేద ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మంగళగిరి ఆటోనగర్‌లోని ఏపీఎంఎస్ఐడీసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. వైద్య రంగంలో ఎన్టీఆర్ తీసుకువచ్చిన మార్పులు, పేద ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించే విధంగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్మరణీయంగా పేదల హృదయాల్లో నిలిచి ఉంటాయని కొనియాడారు. అధికారికంగా ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వ స్థాయిలో నిర్వహించనున్నట్లు ప్రకటించడం హర్షదాయకమన్నారు. ప్రజాసేవలో ఎన్టీఆర్ సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ పి. గిరీషా, ఏపిఎంఎస్ఐడిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే అంటు వ్యాధులు దూరం: కమిషనర్ అలీం బాషా




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతోనే అంటు వ్యాధులు దూరం అవుతాయని నగర కమిషనర్ అలీం భాషా అన్నారు. బుధవారం నగరంలోని ఈద్గా కళ్యాణ మండపం ఆవరణలో ఫ్రైడే – డ్రైడే ,దోమల నివారణ తదితర అంశాలపై ఏఎన్ఎం లకు, శానిటేషన్ సెక్రటరీలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ అలీం భాషా మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాకాలం ముందస్తుగా వచ్చిన నేపద్యం లో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, డయేరియా వంటి వ్యాధులు తరుచుగా వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాలలో నీటి తొట్టెలు, పూల కుండీలు, ఫ్రిడ్జ్ లు, టైర్లు, కొబ్బరి చిప్పలలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, కావున నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి– తాడేపల్లి నగర ప్రజలు పరిష్కార చర్యల కొరకు నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక కాల్ సెంటర్ (7093912653, 08645–295192) నెంబర్లకు సమాచారం తెలిపిన యెడల తగు పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. అడిషనల్ కమిషనర్ శకుంతల మాట్లాడుతూ ప్రజలు అందరు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షా కాలంలో నీటి వల్ల అనేక వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, కావున త్రాగునీటిని వేడి చేసుకుని త్రాగాలని సూచించారు. పరిసరాలలో దోమలు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు పారిశుధ్య సమస్యలతో పాటు ఇతర సమస్యలను సైతం నగరపాలకసంస్థ అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్,అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎంపీహెచ్ఈఓ వెంకటేశ్వరావు, ఏ ఎన్ ఎం లు, శానిటేషన్ సెక్రటరీలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు .


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి – సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
ఆళ్ల వీరభద్రరావు(భద్రం) – గుంటూరు జిల్లా క్రైం రిపోర్టర్ – సెల్ : 9848411984
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ – సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ – సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 9949335 2147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ – సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ – సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ – సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటీ రిపోర్టర్ – సెల్ : 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ – సెల్ : 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్ – సెల్ : 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ – సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 7396234032
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ – సెల్ : 8309237441

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.